TRC
TELANGANA
RESOURCE CENTRE
"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# పత్రిక ప్రకటన

ఒక ప్రజాస్వామిక భారతదేశంలో ఒక రాష్ట్ర సాధనకోసం మూడు తరాలు పోరాటం చేసింది. 1969 ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటే పోరాటపటిమతో ఉద్యమాలు చేస్తూ వచ్చినారు. 1969 ఉద్యమంలో 369 మంది విద్యార్థులు అమరులైతే మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1,000 మందికి పైగా వీరులు బలిదానాలు చేసుకున్నారు. సీమాంధ్రుల నాటకాలు, రాజకీయ పార్టీల, నాయకత్వ స్వార్థ ప్రయోజనాలకోసం వివక్షకు గురవుతున్న ప్రతిసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతునే ఉన్నది. కుల, మతాలకు అతీతంగా తెలంగాణ ప్రజలు ఉద్యమంలో భాగమయ్యారు. తెలంగాణలో ఉద్యమ అణచివేత, విపరీత ఉద్యమ నిర్భందం పార్లమెంటులో ప్రకటించిన తెలంగాణ ప్రకటన వెనక్కుపోవడం మొదలగు సందర్భాలలో యువత ఆత్మహత్యలకు పాల్పడుతూనే వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రతికూలంగా వార్తలు వచ్చినప్పుడు, సీమాంధ్ర పెట్టుబడిదారు అహంకారపు మాటలు విన్నప్పుడు, బలిదానాలు జరిగినాయి ఈ అమరుల ఆత్మగోసను సినిమాగా రసమయి ఫిలింస్ సంస్థ, రసమాయి బాలకిషన్ దర్శకత్వంలో వచ్చిన 'జై తెలంగాణ' (వీరులకు మరణం లేదు)' చిత్రప్రదర్శన తెలంగాణ రిసోర్స్ సెంటర్ టిఆర్‌సి చర్య కార్యక్రమంలో ప్రదర్శించడం జరిగింది.

ఈ చిత్రంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, తెలంగాణ రైతు పరిస్థితి సకల వృత్తులు సంబంధవర్ణలను, ఉద్యమ సంస్థలను, ఒక్క జిల్లాలలోని ఉద్యమ సంస్థలను, ఒక్కజిల్లాలోని ఉద్యమ చైతన్యాన్ని ఎత్తిపట్టిన చిత్రంగా వక్తలు, ప్రపంచించారు.

అయితే తెలంగాణ జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షాలను తీర్చడానికీ పనిచేయ్యాలి ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమానికే ఊపిరైన తెలంగాణ ఆ పాట, తెలంగాణ సంస్కృతిని పరిరక్షించుకోవాలి. భాష యాస, కళలను పరిరక్షణలో భాగంగా ఇన్నిరోజులు ఆంధ్ర ఆధిపత్యంలో మగ్గిపోయిన సినిమా పరిశ్రమలో తెలంగాణ కళాకారులు ప్రయత్నంగా బ్రతికించిన తెలంగాణ సంస్కృతి తొక్కి పట్టింది. అయినా తెలంగాణలో ఆట, పాట,దూం దాంలు గద్దర్, గోరెటివెంకన్న ల ఆటపాటలు పరిరక్షించిన ఆటపాటలు తెలంగాణ సమాజం సినిమాగా కన్పించింది.

ఒకప్పుడు హింది సినిమాలతో సమానంగా నేషనల్ ఆవార్డు గెలుచుకున్న సినిమాలు తెలంగాణలో ఉన్నాయి. కాని ఆంధ్ర ఆధిపత్యంలో వివక్షకు గుర్తయ్యి తెలంగాణ సినిమాకు పటిష్టపరుచుకోవాలి.

- తెలంగాణ సినిమాను బ్రతికించడానికి తెలంగాణ సినిమాను ప్రభుత్వమే నడిపించాలి.
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సినిమాకు సబ్సిడి ఇవ్వాలి.
- హైద్రాబాద్ షుటింగ్‌లకు పర్మిషన్స్‌ను సులభతరం చేయాలి.
- తెలంగాణ సినిమాకు విరివిగా రాయితీలు ఇవ్వాలి.

●పూనే తరహా సినిమా పరిశ్రమను స్థాపించి కళాకారులకు శిక్షణ ఇవ్వాలి. తద్వార తెలంగాణ సినిమాను అభివృద్ధి పరచుకోవాలి.

●తెలంగాణ కళాకారులు, వృధకళాకారులు, కవులు, రచయితలలకు ఫించన్లు ఇవ్వాలి. అని తెలంగాణ కళాకారులకు అందరికే వర్తించే విధంగా చూడాలి.

తెలంగాణ ఉద్యమాన్ని ప్రతిబింభించే విధంగా చిత్రాన్ని నిర్మించిన రసమయి బాలకిషన్ గారికి తెలంగాణ రిసోర్స్ సెంటర్ మరియు చర్చలో పాల్గొన్న వక్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సినిమా కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, చెలాంగ్‌లీవ్ ఫిలీంమ్స్ డాక్యుమెంటరీ దర్శకులు చరణ్, డక్కన్ పోరు సినిమా నుండి కుమారఖన్న మరియు తెలంగాణ సినిమా అసోసియేట్ డైరక్టర్ ఆదర్శ్ మరియు కల్చరల్ ఆర్టిస్ట్ మాణిక్, పిట్టల శ్రీశైలం, దామెందర్ రెడ్డి, తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ వేదకుమార్, జి.దామోధర్ రెడ్డి, శివరాములు గౌడ్, గోపాల్‌రావు, పి.పాండు, పిట్టల శ్రీశైలం, బ్రహ్మాచారి, డి.జంగారెడ్డి, స్వరూపరాణి, సుధాకర్ గౌడ్, ఎం.అరుణ్‌కుమార్, డి.కృష్ణ, ఎ.వెంకట్‌రాములు, మొదలగు వారు పాల్గొన్నారు.

తెలంగాణ రిసోర్స్ సెంటర్